నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 21 జనవరి 2026 పేజీలు 07






## మున్సిపల్ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లతో

# సిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**ఆసిఫాబాద్ ప్రతినిధి,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి కె శ్రీదేవితో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికలలో వినియోగించే సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ,ఓపిఓలకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన బడ్జెట్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని




**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం కమిషనరు, మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాట్లను చేయాలన్నారు. ఆర్వో, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ గురించి చర్చించారు. ఎఫచవతీతీచస్టి, ఎసచవతీతీచస్టి తదితర బృందాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఈ విసి అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల వారిగా పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమగు మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎంత మంది సిబ్బంది అవసరం అవుతారో అంచనా వేసుకొని, తదనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్ల అవసరాలను బట్టి వాటిని ముద్రించేందుకు ఏజెన్సీలు గుర్తించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో

# వేగం పెంచాలి .. జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ బ్యూరో, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ నిధుల క్రింద మంజూరైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మారుమూల గ్రామాలలో రవాణా సదుపాయాలు మెరుగుపడే విధంగా రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు 100 శాతం అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షల కొరకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్నుం డి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
బుధవారం 21 జనవరి 2026

# రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల






పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "సూర్య"క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన తహసీల్దార్ ప్రభాకర్

**కడెం. జనవరి 20.సూర్య మేజర్ న్యూస్.**

ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకమని కడెం తహసీల్దార్




ప్రభాకర్ అన్నారు. మంగళవారం కడెం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో నేటి దిన పత్రిక "సూర్య"2026 క్యాలెండర్ ను సిబ్బందితో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా వెలువడుతు ప్రజల ఆదరణ పొందిన పత్రిక సూర్య అని కొనియాడారు.ముమ్ముందు రోజుల్లో నేటి దిన పత్రిక "సూర్య" ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఏరియా ఆసుపత్రి వార్డ్ అసిస్టెంట్ పసునూరి శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించిన జేఏసీ

**రామకృష్ణాపూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలలో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వార్డ్ అసిస్టెంట్ పసునూరి శ్రీకాంత్ ను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నుకోవడంపై ఆస్పత్రిలో జేఏసీగా ఐఎన్టియుసి, ఏఐటియుసి, సిఐటియు కలిసి మంగళవారం ఆసుపత్రి ప్రాంగణంలో పసునూరి శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక యువకునికి ప్రాధాన్యత ప్రోత్సహించిన్న రాష్ట్ర కమిటీలో చోటు దాకడం వలన ఆసుపత్రి సిబ్బంది అందరూ కూడా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ మేకల రాజయ్య, సులోచన, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు, శ్రీధర్ సిఐటియు మద్దమర్రి ఉపాధ్యక్షులు వెంకటస్వామి, రాహుల్, ఫక్రుద్దీన్, రంజిత్, శివకుమార్, మాట్రాన్ విజయలక్ష్మి , శ్రీనివాస్, మహేష్,జమాదాగిని, కృష్ణ, విజయరావు, పారామెడికల్ స్టాఫ్ పాల్గొనడం జరిగినది.



# మొండి బకాయిలు వసూళ్లు

**పెంచికల్ పేట్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2022-23 స్త్రీనిధి, బ్యాంకు రుణాల మొండి బకాయిల వసూళ్లకు దరోగపల్లి బొంబాయిగూడ గ్రామాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.సంఘ సభ్యులతో కమిట్‌మెంట్ తీసుకుని వసూళ్లు చేపట్టారు.ఆరచవతీతీచర్ ఆక్ట్ యాక్ట్ ప్రకారం బకాయిలు చెల్లించని వారిపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టశీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్‌లు బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్, పొట్టే ఉమా మహేష్, విఓ అధ్యక్షులు, ఎస్ఎస్ఆర్ఎం. శ్రీనివాస్, మండల ఏపీఎం అశోక్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ హరీష్, మండల సీసీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో

# ప్రతిభ కనబర్చిన చిన్మయి చేత్రిక

**బెల్లంపల్లి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని యువ సంఘటన్ హై స్కూల్‌కు చెందిన మూడో తరగతి విద్యార్థిని చిన్మయి చేత్రిక రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటింది. సోమవారం ఆదిలాబాద్ లో నిర్వహించిన అథ్లెటిక్ 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో, అండర్--10 విభాగం లో అథ్లెటిక్స్ 60 మీటర్ల పరుగుపందెంలో చిన్నారి చిన్మయి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానాన్ని సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీ పడిన చిన్మయి చేత్రిక అద్భుతమైన వేగం మరియు పట్టుదలతో మూడో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. చిన్న వయసులోనే ఈ స్థాయి విజయం సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థినికి యువ సంఘటన్ హై స్కూల్ యాజమాన్యం, శారీరక విద్య ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చిన్మయి చేత్రిక సాధించిన ఈ విజయం బెల్లంపల్లి పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.



# ఈ నెల 23న ఇన్నోవేషన్ పంచాయత్

**- తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ. మెరాజ్ ఫహీం**

**మంచిర్యాల,జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఈ నెల 23న కరీంనగర్ లో ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ. మెరాజ్ ఫహీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ఉద్దేశించి ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు కరీంనగర్ పట్టణంలోని ఐ.టి. టవర్ లో నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్ధిపేట, కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి ఈ వేదిక రూపొందించడం జరిగిందని, తమ ఆలోచన, ఆవిష్కరణ / పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ, స్పష్టమైన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. నిపుణులతో నేరుగా చర్చించి, వ్యాపారం/సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ, నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు,ప్రభుత్వ కార్యక్రమాలు,ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు కార్యక్రమంలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# గొర్రెల మందను తలపిస్తున్న కోతుల మంద

**ఖానాపూర్ టౌన్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ముందర గొర్రెల మందలాగా కోతుల మంద కనిపించింది. ఆ దారి గుండి వెళుతున్న ప్రజలు



కొంతసేపు వాటిని చూసినారు. అంత పెద్ద సంఖ్యలో ఒక్క దగ్గర కోతులు కనిపించడంతో, ఎవరో వాటిని పట్టుకువచ్చి ఖానాపూర్ లో వదిలిపెట్టినారని ప్రజలు మాట్లాడుకున్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై

# పల్స్ యాప్ ద్వారా పర్యవేక్షణ

**- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యంపై ఐ టి డి ఎ పల్స్ ఆప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను పొందుపరిచే విధంగా యాప్ రూపొందించడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమాధికారులు, ఎ ఎన్ ఎం లు ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం సంబంధిత వివరాలతో విద్యార్థుల ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఈ యాప్ ఉపయోగించి ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని, ఈ యాప్ ద్వారా విద్యార్థులకు భోజనంలో అందిస్తున్న ఆహారం వివరాలు నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా విద్యార్థుల ఆరోగ్యం వివరాలు తెలుసుకోవడం, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ యాప్ లో నమోదు చేసిన సమస్యలను ఎప్పటికప్పుడు ఇక్కడే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్ లోడ్ చేసిన తర్వాత రోజు ప్రాజెక్టు అధికారి కార్యాలయం నుండి స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల విద్యా సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ఆన్ లైన్ లో tgmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం.7331170790 లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి. తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపల్ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.




### చింతలమానేపల్లిలో అంగరంగ వైభవంగా

# గురుపాదుక దర్శనం

## - జగద్గురు నరేంద్ర చార్యాజీ మహారాజ్ గురుపాదుకల దర్శనానికి వేలాది భక్తులు

**చింతలమానేపల్లి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాల ప్రాంగణంలో జగద్గురు రామానందచార్య స్వామి నరేంద్ర చార్యాజీ మహారాజ్ గురుపాదుక దర్శనం



సమ్మేళనం భక్తుల అధిక సంఖ్యలో హాజరుతో ఘనంగా నిర్వహించారు. మండలంతో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి గురుపాదుకలను దర్శించుకుని పునీతులయ్యారు. ఈ గురుపాదుకలను ముందుగా బాలాజీ అంకోడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య--చిన్నక్క నివాసంలో ప్రత్యేక పూజలు మూడు రోజులపాటు నిర్వహించి అనంతరం మండలంలోని కొమరం భీమ్ చౌరస్తా నుంచి మంగళవారం భాజా భజంత్రీలతో గురుపాదుకల శోభాయాత్రను అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ ఊరేగింపులో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్, తల్లి జిజియాబాయి వేషధారణలో గుర్రపు స్వారీలు, సీతారాములు,



లక్ష్మణుడు, ఆంజనేయుడు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా భక్తులు మంగళ హారతులతో పాల్గొని శోభాయాత్రకు మరింత శోభను చేకూర్చారు. మాస్టర్ మైండ్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వేదికపై పెద్దలు, ముఖ్య అతిథులను సన్మానించగా, సేవాభావంలో భాగంగా పేదవారికి కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. అనంతరం గురుపాదుకలకు విశేష పూజలు నిర్వహించి, భక్తులందరికీ సక్రమంగా దర్శనం కల్పించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుమారు 5000 మంది భక్తులు పాల్గొనగా, వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. గురుభక్తి, సేవా తత్వం, సామాజిక బాధ్యత కలిసి ప్రతిబింబించిన ఈ గురుపాదుక దర్శనం సమ్మేళనం చింతలమానేపల్లి మండలంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వెల్లివిరిసేలా చేసిందని భక్తులు తెలిపారు.

## తిర్యాణి అటవీ శాఖ ఆధ్వర్యంలో పులుల ఘనన

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్:**

ఆసిఫాబాద్ డివిజన్ గిన్నెదారి, తిర్యాణి రేంజ్ పరిధిలో తేదీ 20-01-2026 నుండి జాతీయ పులుల గణన ప్రారంభం కానున్నట్లు ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా సిబ్బంది పాల్గొంటున్నట్టు అటవీ శాఖ




అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పులుల గణనకు సంబంధించిన పరికరాలను తిర్యాని సర్పంచ్ మాడావి రాజేష్ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం 25 -1 -2026 వరకు 6 రోజులు కొనసాగుతుందని అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత పెంపు అవసరం

## - సర్పంచ్ జాదవ్ దినేష్

## - ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సిరికొండ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్

గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపు అత్యవసరమని సర్పంచ్ జాదవ్ దినేష్ అన్నారు. మంగళవారం ధర్మసాగర్ గ్రామంలో వీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో, ఆర్‌బీఐ సహకారంతో నిర్వహించిన గ్రామీణ స్థాయి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వేణు ప్రసాద్‌తో కలిసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడిన సర్పంచ్



దినేష్ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి బ్యాంక్ ఖాతాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత ఇన్సూరెన్సులు ప్రతి ఖాతాదారుడు బ్యాంకుల ద్వారా పొందాలని కోరారు. సైబర్ క్రైమ్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, వాట్సాప్ గ్రూపుల్లో అనుమానాస్పద ఏపీకే లింకులు ఓపెన్ చేయవద్దని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ డిమాండ్ చేస్తే చెప్పరాదని హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు పొదుపు విషయంలో ముందుంటారని గుర్తుచేస్తూ, పొదుపు చేసిన సొమ్మును బ్యాంకుల్లో జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు సంతోష్, అరవింద్, ప్రసాద్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బిక్కు నాయక్, మహిళలు పాల్గొన్నారు.

## నాగోబా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఇంద్రవెల్లి మండలంలో గల కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయాన్ని బీఆరచవతీతీచస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ దర్శించుకున్నారు,ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పవిత్ర నాగోబా జాతర సందర్భంగా ఆదివాసీ సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మెస్రం వంశస్థులు అత్యంత పవిత్రంగా పూజించే



ఆదివాసీల ఆరాధ్య దైవమైన నాగోబా దేవుని జాతర ప్రకృతి ఆధ్యాత్మికత సామూహిక జీవన విలువలకు ప్రతీకగా నిలుస్తుంది, తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని చాటుతుందనీ నాగోబా జాతర ఐక్యత, సమానత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తుందని ప్రకృతితో సాన్నిహిత్యంగా జీవించే ఆదివాసీ జీవన విధానం నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని నాగోబా జాతర ద్వారా ఆదివాసీ సంప్రదాయాలు, కళలు, ఆచారాలు మరింతగా వికసించాలని ఆకాంక్షించారు. నాగోబా దేవుని ఆశీస్సులతో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు వారితో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి


**సారంగాపూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్:** గ్రామీణ క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని,ఎంపీడీవో లక్ష్మీకాంతరావు అన్నారు. సారంగాపూర్ క్లస్టర్ పరిధిలోని సారంగాపూర్,నాగపూర్ చించోలి(యం),అడెల్లి,రవీంద్ర నగర్,గ్రామాల క్రీడాకారులకు మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడలను మంగళవారం రోజు ప్రారంభించినట్లు తెలిపారు. పల్లె క్రీడాకారులను గుర్తించి,ప్రతిభవంతులైన క్రీడాకారులను,అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడంమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాలను నిర్వహిస్తుందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ గ్రామ సర్పంచ్ భూమన్న,అడెల్లి గ్రామ సర్పంచ్ సాయన్న,ఉప సర్పంచ్ కృష్ణరెడ్డి,సారంగాపూర్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ,నాగపూర్ పంచాయతీ కార్యదర్శి గోపికృష్ణ,వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమం గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి -ఎమ్మెల్యే రామారావు పటేల్

**లోకేశ్వరం,జనవరి20,సూర్య మేజర్ న్యూస్ :**

నియోజకవర్గ రైతుల సంక్షేమం అభివృద్ధి,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మండలం వాస్తాపూర్ గ్రామం పెద్ద చెరువులో 11 లక్షల నిధులతో మరమ్మత్తు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువు పనులు పూర్తయితే దాదాపు 35 ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని, తద్వారా నీటి ఎద్దడులు తగ్గి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. చెరువు మరమ్మత్తుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కన్వీనర్ బొడికే సాయన్న,నాయకులు బద్దం గంగారెడ్డి,జైసాగర్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి,అంజన్ రెడ్డి, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు

# మినహాయింపు ఇవ్వాలి

### - ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్

**సిరికొండ, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందే నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి పూర్తి మినహాయింపు కల్పించాలంటూ స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్ డిమాండ్



చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు సోన్పల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాల, రాయిగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5న ఏ ఐ జాక్టో ఆధ్వర్యంలో తలపెట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా లక్షలాది ఉపాధ్యాయులను ఇబ్బందుల్లోకి నెట్టిన టెట్‌పై సుప్రీం కోర్టు తీర్పును పునర్విమర్శించేందుకు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్రాన్ని కోరారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్యంతోనే ఈ తీర్పు వెలువడిందని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్‌తో పి.ఆర్.సి.ను వెంటనే అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి, సిపిఎస్ ఉద్యోగులకు 90శాతం జి.పి.ఎఫ్ ఏరియర్స్‌ను 30 వాయిదాలుగా చెల్లించే పద్ధతిని మార్చాలని కోరారు. జి.పి.ఎఫ్ పెండింగ్ బకాయిలను విడుదల చేసి, వడ్డీ రేటును నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వీస్ రూల్స్‌ను రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. హెల్త్ కార్డుల అమలు త్వరితగతిన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శంకర్, గుడిహాత్నూర్ మండల ప్రధాన కార్యదర్శి దుర్వ వసంత్, రాంకుమార్, గణేష్ ఉపాధ్యాయులు భాస్కర్, విజయ్ ప్రకాష్, తుక్డోజి రతన్ సింగ్ గంజానంద్ నాయక్ కేశవ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను

# పరామర్శించిన ఎమ్మెల్యే

**జన్నారం, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల రకరకాల కారణాలతో జన్నారం మండలంలో మృతిచెందిన కుటుంబాలను మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. మండలంలోని టీజీపల్లి, రేండ్లగూడ, కొత్తపేట, బాదంపల్లి గ్రామాలలో అనారోగ్యానికి గురై మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి, అనారోగ్యానికి గల కారణాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులను




అడిగి తెలుసుకున్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం బాధాకరమనీ ఆయన అన్నారు. అధైర్య పడకుండా కుటుంబాన్ని చక్కగా పోషించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్ర శేఖర్ ను సైతం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. అస్వస్థతకు గల కారణాలను చంద్ర శేఖర్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, షాకీర్ హుస్సేన్, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, దుమాల్ల రమేష్ తదితరులున్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నేత్ర, అవయవ దాన అవగాహన సదస్సు

### - అపోహలు వీడి ప్రజలందరు నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలి
### - జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్

**బెల్లంపల్లి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మండలం బుధ కలాన్ గ్రామంలో నిర్వహించిన మహిళ సమాఖ్య సమావేశంలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదాశయా ఫౌండేషన్ వారి సహకారంతో నేత్ర, అవయవ ,శరీర దాన అవగాహన సదస్సు మరియు అంగీకార పత్రాలు స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి నేత్ర, అవయవ మరియు శరీర దానం గొప్పదని, పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదని, ప్రజలందరూ మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని,నేత్ర దానం ద్వారా మరణించిన మన కళ్ళ ద్వారా ఈ ప్రపంచాన్ని చూసే అద్భుత అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని కోరారు.నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి యొక్క కళ్ళలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకి అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సకి ఉపయోగపడే అవకాశం ఉందని ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర,అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బుధ కలాన్ గ్రామ సర్పంచ్ దాడి నగేష్, ఉప సర్పంచ్ చింతపురి అనసూర్య, వార్డు సభ్యులు ఆవుల రాజన్న,కోట సుధాకర్,ఓరగంటి సంపత్, పాయబోయిన స్వప్న మరియు రాంపెల్లి శ్రీనివాస్ ,హాజరైన మహిళా సంఘం సభ్యులు సుమారు 50 మంది నేత్ర అవయవ దానానికి అంగీకారం తెలియడం జరిగింది. అందరిని అభినందిస్తూ జనహిత సేవా సమితి మరియు సదశయా ఫౌండేషన్ ద్వారా డోనర్ కార్డులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోట కరుణాకర్ శరీర దానానికి ముందుకు రావడంతో వారిని అభినందిస్తూ శాలువతో సత్కరించి డోనర్ కార్డ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించి నేత్ర అవయవ దానానికి ముందుకు వచ్చిన గ్రామ సర్పంచ్ దాడి నగేష్, ఉప సర్పంచ్ చింతపురి అనసూర్య మరియు వార్డు సభ్యులు మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి జనహిత సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలువుతు మీ స్ఫూర్తితో మరిన్ని నేత్ర, అవయవ మరియు శరీర దాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి హరిక్రిష్ణ, వెలుగు కో ఆర్డినేటర్ రాజనాల సుందరేష్ జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్ కార్యవర్గ సభ్యులు మోటపకుకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అఖిల భారత పులుల

# గణన సర్వే ప్రారంభం

### - ఆధునిక కెమెరా ట్రాప్‌లతో రాష్ట్రవ్యాప్తంగా 3,000 బీట్లలో విస్తృత లెక్కింపు ప్రారంభం

**సిరికొండ జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలో అడవి పులుల సంరక్షణకు మరొక కీలక దశ ఆరంభమైంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న 'అఖిల భారత పులుల గణన సర్వే2026' లో భాగంగా రాష్ట్రంలోని అన్ని ఫారెస్ట్ బీట్లలో మంగళవారం నుంచి భారీ స్థాయిలో లెక్కింపు ప్రారంభమైంది. 3,000పైగా బీట్లలో ఒకేసారి జరుగుతున్న ఈ సర్వేకు అటవీశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. సిరికొండ మండల ఫారెస్ట్ కార్యాలయంలో రేంజ్ అధికారి నాగవత్ స్వామి సర్వే ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులుల కదలికలు, వాటి నివాస ప్రాంతాల నిజమైన పరిస్థితులను గుర్తించడానికి ఆధునిక కెమెరా




ట్రాప్‌లను పెద్ద ఎత్తున అమర్చారు. ఫీల్డ్ టీములు అడవిలో పాదముద్రలు, విసర్జన నమూనాలు, గోర్లు రాసిన గుర్తులు వంటి సూచనలను కూడా సేకరిస్తున్నాయి. పులుల భద్రత, అడవుల సమతుల్యత, పర్యావరణ స్థిరత్వాన్ని అంచనా వేయడంలో ఈ సర్వే కీలక సూచిక అని స్పష్టం చేస్తోందన్నారు. అడవుల పరిరక్షణలో స్థానికుల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సంతోష్, భీంజి నాయక్, బేస్ క్యాంప్ సిబ్బంది జుగాందిరావ్ మారుతి జంగు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారున్ని చంపి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని

# పరామర్శించిన జాన్సన్ నాయక్

**జన్నారం, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**


జన్నారం మండలం రాంపూర్ లో ఇటీవల కుమారుడు కార్తీక్ ను కత్తితో కోసి చంపి, తండ్రి భూమయ్య సైతం కసితో కోసుకొని ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ ఇంచార్జి భుక్య జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఆర్థిక పరిస్థితులతో తండ్రి కొడుకులు హత్యకు గావించడం బాధాకరమని జాన్సన్ నాయక్ అన్నారు. అదేవిధంగా తిమ్మాపూర్ లో ఇటీవల మృతి చెందిన కుందారపు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని సైతం జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాజారాం రెడ్డి, జిల్లా నాయకులు జాడి గంగాధర్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్, జునుగూరు మల్లయ్య తదితరులు ఉన్నారు.



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి, బీజేపీ తోనే సాధ్యం- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నస్పూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని, రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నస్పూర్ మండలం జోన్ 31 డివిజన్‌లో, మంగళవారం నూతన చేరికల కార్యక్రమం నిర్వహించినారు. బీజేపీ పార్టీలో చేరిన 200 మందికి పైగా, వార్డు ప్రజలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని, రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపిస్తే, కేంద్ర ప్రభుత్వ నిధులతో, కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, సత్రం రమేష్, తిప్పని భీమయ్య, పొన్నవేని సదయ్య, చెల్ల విక్రమ్, ఈర్ల సదానందం, బద్రి శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం ... మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్





**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

"అరైవ్అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఆటో,లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.భాస్కర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం అనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్అలైవ్" కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆటో,లారీ డ్రైవర్లు,వాహన యజమానులకు ట్రాఫిక్ ,రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ,గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొంటూ,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమని తెలిపారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన , కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావాన్ని ప్రజలకు, వాహనదారులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు అందరిచే రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్టీఓ గోపీనాథ్,పోలీస్ అధికారులు,డాక్టర్లు, విద్యార్థులు ,సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## మామడ మండలంలో సీఎం కప్

**మామడ,జనవరి20, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలో ఆటలు క్లస్టర్ వైజ్‌గా మామడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది. వీటిలో సెలెక్షన్ అయిన



వాళ్లని 28వ తారీఖు నుంచి 31 తారీకు వరకు మామడ మండలంలో మండల్ లెవెల్ సీఎం కప్ ఆటలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంఈఓ వెంకటరమణారెడ్డి , మామడ జిపిఓ నువ్వుల రాజేందర్ సర్పంచు చంద్రకళ సురేందర్ , ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్,పిడి సత్యనారాయణ, పోశెట్టి,క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి... ఏం.పి.డి.ఓ. రమాకాంత్

**ఖానాపూర్ టౌన్ ,జనవరి 20 , సూర్య మేజర్ న్యూస్**

ఆటలు మానసిక పరిపక్వతకు దోహదం చేస్తాయని, గెలుపు ఓటములతో పనిలేకుండా ప్రయత్నించాలని ఖానాపూర్ మండల అభివృద్ధి అధికారి, సి.ఎం.కప్ చైర్మన్ రమాకాంత్ అన్నారు. నాలుగు గ్రామ పంచాయతీల క్లస్టర్ సి.ఏం.కప్ క్రీడాకారుల ఎంపిక పోటీలు మస్కాపూర్ లో మంగళవారం జరిగిన సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.



సుర్జాపూర్,మేడంపెల్లి,మస్కాపూర్,ఎక్బాల్పూర్ గ్రామపంచాయతీల క్రీడాకారులతో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ ఆటల్లో పోటీలు నిర్వహించారు. సభలో వక్తలు మాట్లాడుతూ మానసిక దృఢత్వం, ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకప్ కన్వీనర్, ఎం.ఇ.ఓ సంధ్యారాణి, సర్పంచులు దోనికేని లక్ష్మి దయానంద్, బక్కశెట్టి వెంకట్రాములు, పార్షపు రోహిత శ్రీనివాస్, గుగ్లవత్ రాజేందర్, ఉపసర్పంచ్ దోనికేని వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, మునీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్, అలేఖ్య, అనిత,ఉపాధ్యాయులు నరేందర్ రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు కల్పన,మల్లేష్, సురేందర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు ను సందర్శించిన
## జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు

**పెంచికల్ పేట్,జనవరి20,సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థులకు ఆర్థిక సాక్షరత పెంపొందించేందుకు పి.ఎం.శ్రీ జెడ్.పి.ఎస్.ఎస్ పాఠశాల విద్యార్థులు మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెంచికల్ పేట్ బ్రాంచ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో బ్యాంకు సేవల గురించి ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.బ్యాంకు ఇన్‌చార్జ్, క్యాషియర్ కిషోర్ గారు, ఫీల్డ్ ఆఫీసర్ మరియు సిబ్బంది విద్యార్థులకు బ్యాంకింగ్‌లోని వివిధ సేవలు, లెక్కల నిర్వహణ, డిపాజిట్లు, రుణాలు వంటి అంశాలను ఆచరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు బ్యాంకు పనితీరు, డిజిటల్ లావాదేవీలు గురించి ముఖ్యంగా తెలుసుకున్నారు.పాఠశాల నుంచి జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆర్థిక అవగాహనను పెంచడంలో ముఖ్య పాత్ర పోషించిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గోపి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు జి.యాదగిరి, ఈశ్వరరావు, నాగరాణి, విజయ్ మరియు బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు బి.వి.జి రాంజి పథకం కూలీలకు వరం ... సర్పంచ్ చెడుమకి సుజాత.

**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని లకంపురం గ్రామపంచాయతీ పరిధిలో బివిజి రామ్‌జి పథకం పనులను సర్పంచ్ చెడుమకి సుజాత ప్రారంభించారు. సర్పంచ్ సుజాత మాట్లాడుతూ వికసిస్ భారత్ పథకము దినసరి కూలీలకు ఒక వరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వందరోజుల పనిని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కూలీలకు ఆదాయ మార్గాన్ని చూపిందని అన్నారు. వికసిస్ భారత్ పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు సంతోషాన్నిస్తుందని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేంగే పూజ,మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజలందరూ ట్రాఫిక్ నియంత్రణ పాటించాలి
### - జాతీయ భద్రత మహోత్సవాలు ట్రాఫిక్ నియంత్రణ అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్.**

అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్లో అరైవ్ అలైవ్ పేరుతో నిర్వహించిన జాతీయ భద్రత మహోత్సవాలు ట్రాఫిక్ నియంత్రణల అవగాహన సదస్సుకు బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్సులు హెల్మెట్లు తప్పకుండా ధరించాలని, హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వాటిని నివారించాలంటే జిల్లా కేంద్రంలోనే కాకుండా మండల కేంద్రాలలో లైసెన్సులు జారీ కేంద్రాలను పెడితే తప్పకుండా లైసెన్సులు డ్రైవింగ్ నివారణ



సాధ్యమవుతుందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు నైతిక బాధ్యత కలిగి



ఉండాలని, వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా పోలీస్ నియమాలను పాటించాలని అన్నారు. ఈ జాతీయ భద్రత మహోత్సవం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మాజన్, జిల్లా జడ్జి, అడిషనల్ ఎస్పీ మౌనిక, డిఎఫ్ఓ పాటిల్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ ఇచ్చోడ, బోథ్ మాజీ ఎంపీపీలు ప్రీతం రెడ్డి తుల శ్రీనివాస్ దేవేందర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు వరం ప్రభుత్వ గురుకులాలు .. జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్,జనవరి 20,సూర్య మేజర్ న్యూస్**



పేద విద్యార్థులకు ప్రభుత్వ గురుకులాలు వరం లాంటివని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ లతో కలిసి తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ద్వారా మైనారిటీ గురుకులాల ప్రవేశాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు గురుకులాల ద్వారా ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. గురుకులాలలో అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు అన్ని వర్గాల వారి నుండి, 6, 7, 8 తరగతులలో మైనారిటీ విద్యార్థులకు ఖాళీలు ఉన్నచోట ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలను అభివృద్ధి పరచడంలో

## సర్పంచులదే కీలక భూమిక

### -జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్

**కాగజ్నగర్ ,జనవరి 20, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి సర్పంచ్ ల బాధ్యత అని



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, టిజిఐఆర్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, హరికిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ సర్పంచ్ల శిక్షణలో భాగంగా నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు మొదటి విడత, ఫిబ్రవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండవ విడత, 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడవ విడత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ లు పంచాయతీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు.

### నూతన ఎఫ్డీఓను సన్మానించిన బిజెపి నాయకులు

**పెంచికల్పేట్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

కాగజనగర్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో మంగళవారం రోజు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఫారెస్ట్ ఎఫ్డీఓ అప్పయ్యను పెంచికల్ పేట్ మండలం ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచేందర్ ఆధ్వర్యంలో స్థానిక మండల బీజేపీ నాయకులు కలిసి సన్మానించారు. మండల ప్రాంతంలో ఉన్న అనేక అడవి శాఖ సంబంధిత సమస్యలను వివరంగా తెలిపారు. నూతన అధికారి సానుకూలంగా స్పందించి, శీఘ్ర పరిష్కారాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గణపురం నాగేష్, బండి ప్రభాకర్, జునగారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి ఒక్కరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి...ఏఈఓలు

**పెంచికల్పేట్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు గౌసియా, వంశీ అన్నారు. మండలంలోని దరోగపల్లి గ్రామంలో, ఎల్కపల్లి కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ రైతులకు గుర్తింపు కార్డు ద్వారానే కేంద్రం అందించే అన్ని రకాల పథకాలు, పీఎం కిసాన్ నిధులు వస్తాయని రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రైతులు పట్టా పాస్ బుక్కు, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఉన్న మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

### జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మందమర్రి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం 2026 వార్షిక క్యాలెండర్ ను కొంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను రెడ్డి సంఘం సభ్యులందరు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా నాయకులు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం వార్షిక క్యాలెండర్ ను మందమరి పట్టణంలో విడుదల చేయడం పెద్ద సంఖ్యలో హాజరైన రెడ్డి కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతంగా చేసేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. రెడ్డి కులస్తులకు ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల అమలులో తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిని ఎదుర్కొనేందుకు సమిష్టిగా ముందుకు రావాలని వారు కోరారు. పార్టీలకు అతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లాలోని రెడ్డి సోదరులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రెడ్డి కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఓసీలకు అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ పై రెడ్డి బాంధవులు అందరూ ఐక్యంగా ఉండి విమర్శలను వెనక్కి తీసుకునేలా చేయాలని కోరారు. రెడ్డి సంక్షేమ సంఘం సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రెడ్డి జాతి అభ్యున్నతికి పాటు పడాలని అన్నారు. రెడ్డి కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా సంఘంలోని నిరుపేద సభ్యులకు చేయూత నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నరహరి శ్రీధర్ రెడ్డి, ఇంచార్జ్ కొంగల తిరుపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మద్దుల మనోహర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజబాబు రెడ్డి, వెంకట్ రెడ్డి, సలహాదారుడు పోతరెడ్డి సదాశివరెడ్డి, మందమర్రి జనరల్ సెక్రెటరీ రాగిడి రాంరెడ్డి, మండల ఇంచార్జి సమ్మిరెడ్డి అరుణోదయ, మందమర్రి యూత్ ప్రెసిడెంట్ మంద వేణుగోపాల్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి, పెండ్రి తిరుపతి రెడ్డి, గుర్రాల వెంకట రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, గుడి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంకితభావంతో కృషిచేసి

### బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

### - రీసెర్చ్ & డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సిహెచ్ వెంకటరమణ

**మందమర్రి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు అంకితభావంతో పనిచేసి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రీసెర్చ్ & డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సిహెచ్ వెంకట



రమణ సూచించారు. ఏరియాలోని కెకె ఓసిపి ని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తో కలసి మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించగా జిఎం కార్యాలయ అధికారులతో కలిసి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, ఐఈడి డీజీఎం కిరణ్ కుమార్, అకౌంట్స్ (డిజిఎం) ఆర్వివిఎస్ఆర్కె ప్రసాద్, ఏరియా సర్వే అధికారి డీజీఎం దేశాయి, డివైఎస్ఈ అండ్ ఎం పర్చేస్ బాబు ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిఎంఎస్ లో భారీగా చేరికలు - అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

**శ్రీరాంపూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్** ప్రగతి స్టేడియం శ్రీరాంపూర్ సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కార్ప్స్, ( ఎస్ అండ్ పి సి ) నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న సెక్యూరిటీ విభాగం కార్మికులు సంస్థ ఆస్తులను కంటికి రెప్పలాగా, ఎండనక వాననక భీకరమైన చలిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ విభాగం కార్మికులు సైన్యంతో సమానమని, సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సంస్థలో పనిచేస్తున్న సెక్యూరిటీ విభాగం గౌరవప్రదమైన డెసిగ్నేషన్ మార్పు కొరకు కృషి చేస్తామని తెలిపినారు. ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధమైన క్యాడర్ స్కీం ఏర్పాటుకు కృషి చేస్తామని, సెక్యూరిటీ విభాగం నుండి పనిచేస్తున్న ఉద్యోగికి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ పదోన్నతి కల్పించుటకు కృషి చేస్తామని తెలిపినారు. కార్మికుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన నాయకత్వం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అని బొగ్గు గనుల సాధన కోసం కృషి చేస్తామని, సింగరేణి గోదావరి పరివాహక ప్రాంతం గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఆరు జిల్లాలలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, అన్వేషణ సర్వే డిపార్ట్ మెంట్ నివేదికలు చెబుతున్నాయని ఖనిజ సంపద తెలంగాణ ప్రాంత గని కార్మికుల ఆత్మగౌరవ సంపదన, సంస్థ అభివృద్ధికి, దేశ ప్రగతికి భూగర్భం నుండి వచ్చే సంపదను రాష్ట్ర ప్రభుత్వ కుట్రలతోటి ద్వంద వైఖరి విధానం వలన కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చేసే కుట్రను నిలిపివేయాలని డిమాండ్ చేసినారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యం కావాలని, హక్కుల పరిరక్షణ, దేశ ప్రగతి సాధించడమే బిఎంఎస్ లక్ష్యముగా పనిచేస్తుందని తెలిపినారు. దేశంలో బలమైన అత్యధిక సభ్యత్వం కలిగిన జాతీయ భావాలు కలిగిన మొదటి ప్రాధాన్యత సంఘముగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, విద్య వైద్యం కోసం నూతన బొగ్గు గనుల సాధన ద్వారా సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులను చైతన్య పరుస్తూ పనిచేస్తుందని తెలిపినారు. శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కార్పొరేషన్, సెక్యూరిటీ విభాగం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై యూనియన్ లోకి పబ్బతి మల్లేష్, అప్పాల రవీందర్, అష్టకాల శ్రీధర్. ఆకుతోట బాలకృష్ణ, బొప్పు లక్ష్మణ్, బొద్దుల పని కుమార్, మేరుగు శ్రీనివాస్, ఎండి అబ్దుల్లా, ఐలి శ్రీనివాస్, పర్తి రెడ్డి నరేందర్, ధరావత్ మోహన్, సుంకరి మొండయ్య, తీర్థాల సదానందం, దాసరి శంకరయ్య, కొత్తకొండ దేవేందర్ చేరారు. కొమ్మ బాపు పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న బోయిన మల్లేష్ జాయింట్ సెక్రెటరీ, కట్టుకూరి సతీష్ జాయింట్ సెక్రెటరీ, రాజారాం కిరణ్ జాయింట్ సెక్రెటరీ, జల్ల తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బుర్ర అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



## - సి సి ఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సి సి ఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని సి సి ఎల్ ఎ కార్యాలయం నుండి రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రీ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి సి ఎల్ ఎ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. విజయ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నక్షాలు లేని 37 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడతలు ఈ గ్రామాలలో రీ సర్వేకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్సుడ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సి సి ఎల్ ఎ కు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**రామకృష్ణాపూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**
చెన్నూర్ క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి వివేక్ వెంకట స్వామి. సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. రాస సంపత్. (



మాజీ వార్డ్ మెంబర్ ) తీగల రమేష్( మాజీ వార్డ్ మెంబర్ ) పులి శ్రీనివాస్. బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు దొమ్మేటి కుమారస్వామి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య ఉడ్నాల శ్రీనివాస్. పార్వతి విజయ. బత్తిని రవి పందెన కృష్ణ. గాజుల శంకర్. ముక్తి శ్రీనివాస్. ఎండి గౌస్. పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

## - నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్

**ఖానాపూర్ టౌన్ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్**
త్వరలో జరగబోవు మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు.మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని పద్మశాలి సంఘభవనంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డా. పుల్లారావు హాజరై, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై స్థానిక నాయకులకు దిశ నిర్దేశం చేశారు.



అనంతరం రితేష్ రాథోడ్ మాట్లాడుతూమున్సిపాలిటీలో పార్టీ బలంగా ఉందని అందరూ సంసిద్ధంగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**
కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వేడుకల నిర్వహణకు







ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు.పార్కింగ్,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.సభా వేదిక సమీపంలో అంబులెన్స్,అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం ఏర్పాట్లు

**శ్రీరాంపూర్, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... జనవరి 26న ప్రగతి స్టేడియం శ్రీరాంపూర్ కాలనీలో నిర్వహించబోవు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు సంబంధించిన ముందస్తు పనులన్నీ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని దీనికి కావలసిన ఏర్పాట్లు ఆయా విభాగాల అధిపతులు చేసుకోవాలని సూచించారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వారందరికీ కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అలాగే శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి సన్మానం, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు చుట్టు ఉన్న కాలనీవాసులు అందరూ పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, డిజిఎం వర్క్ షాప్ రవీందర్, డీజీఎం ఫారెస్ట్ ఏబీ హరి నారాయణ, క్వాలిటీ మేనేజర్ కె. వెంకటేశ్వర రెడ్డి, డివై పియం యం. రాజేష్, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన యువ నాయకుడు బద్దం పోతారెడ్డి

**నేరడిగొండ జనవరి 20 సూర్య మేజర్ న్యూస్.**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బద్దం పోతారెడ్డి గుడిహత్నూర్ మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన అల్లూరి పార్వతికి రూ, 60000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో 23న సామూహిక అక్షరభ్యాసం

**మందమర్రి, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.** వసంత పంచమి పురస్కరించుకుని ఈ నెల 23 న మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, అక్షరాభ్యాసం చేయించుకోవాలనుకునే తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ కట్ల శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 23న సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్షరాభ్యాసం చేయించుకోవాలనుకునే చిన్నారుల పేర్లను ముందుగా పాఠశాలలో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ అధ్యక్షులు బండారు సూరిబాబు మాట్లాడుతూ వసంత పంచమి రోజు విద్యాదేవత శ్రీ సరస్వతి మాత జన్మదినం కావడంతో ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, ఉజ్వల భవిష్యత్తు కలుగుతాయని అన్నారు. పాఠశాల కార్యదర్శి దాసరి రాములు మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకునే పిల్లలకు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఫోటోతో పాటు కుంకుమ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితమని, దీనికి అవసరమైన పూర్తి సహకారాన్ని కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 90597 77209, 90145 99910, 98496 31795 గల ఫోన్ నంబర్ లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# జిల్లాకు చెందిన కరాటే ప్రముఖులకు దక్కిన అరుదైన గౌరవం

## - అమ్ముల భూషణ్, డి. చిరంజీవి. జాతీయ స్థాయి కియో జడ్జీలుగా ఎంపిక

**నిర్మల్ ప్రతినిధి జనవరి 20, సూర్య మేజర్ న్యూస్.**
కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ (కియో) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో, నిర్మల్ జిల్లాకు చెందిన అమ్ముల. భూషణ్, డి. చిరంజీవిలు జాతీయ స్థాయి కరాటే జడ్జీలుగా ఎంపిక చేయబడ్డారు.కరాటే క్రీడాభివృద్ధికి దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న కియో సంస్థ ద్వారా ఈ గౌరవం లభించడం నిర్మల్ జిల్లా కరాటే సంఘానికి గర్వకారణంగా నిలిచింది.భూషణ్, చిరంజీవిలు కరాటే శిక్షణ, న్యాయ నిర్ణయ నైపుణ్యంలో విశేష అనుభవం కలిగి ఉండటం వల్ల ఈ స్థాయి గుర్తింపు పొందడం విశేషం. భవిష్యత్ జాతీయ కరాటే పోటీల్లో వారు అధికారిక జడ్జీలుగా తమ సేవలు అందించనున్నారు.ఈ విజయంతో నిర్మల్ జిల్లా కరాటే విద్యార్థులకు మరింత ప్రేరణ లభిస్తుందని తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్,జిల్లా కరాటే ఎగ్జామినర్ సెన్సాయ్ తేజేందర్ సింగ్ భాటియా, జిల్లా ప్రెసిడెంట్ శ్రీకాంత్ తెలియజేస్తూ వారిని గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ వంశీ కృష్ణ, సాయి కృష్ణ, మృనాలిని తదితరులు పాల్గొన్నారు.

